GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

గురువారం , జులై 03, 2025 పేజీలు 3

# లక్ష్యాన్ని మించి బొగ్గు ఉత్పత్తి

**-జీఎం శాలెం రాజు**




**టి మీడియా, జులై 2, కొత్తగూడెం :**
ఈ ఆర్థిక సంవత్సరం జూన్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించన 11.27 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.23 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడంలో సహకరించిన కార్మికులకు, అధికారులకు, యూనియన్ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 37.40 లక్షల టన్నులకు గాను 38.29 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 102% శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించినట్లు తెలిపారు.కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 668 మంది వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. అలాగే 72 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం మిగతా 3లో



## కళాశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

-విద్యార్థులతో చర్చ

3లో



## తండ్రిని నరికి చంపిన కొడుకు

3లో

# ఇచ్చిన హామీ అమలు చేస్తాం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటన**




**టీ మీడియా. జులై 2. ఖమ్మం రూరల్:**
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు.ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం- ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు.గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు. ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు.ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో అర్హులకు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మిగతా 3లో


# ఆపరేటర్లకు, డ్రైవర్లకు శిక్షణా తరగతులు

**-పాలుగొన్నజిఎం దుర్గం రామచందర్**

**టి మీడియా, జులై 2,పినపాక ప్రతినిధి:**
సింగరేణి మణుగూరు ఏరియా పైలట్ కాలనీ లోని ఎంవిటిసి శిక్షణ కేంద్రంలో బుధవారం ఈపి ఆపరేటర్లకు, ఎంవి డ్రైవర్లకు సేఫ్టీ డెవలప్మెంట్ %డ% ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ప్లాన్పైరెండురోజులశిక్షణతరగతులనుమంగళవారంజిఎందుర్గంరామచంద్రర్ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ,బొగ్గు ఉత్పత్తిలో ఎంతో నిబద్ధతతో పని చేసే మణుగూరు ఏరియా ఉద్యోగులు ప్రమాదాలకు ఏమాత్రం అవకాశం లేకుండా యాజమాన్యం ద్వారా ఆయా గనులు డిపార్ట్మెంట్ల నందు రక్షణపై తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందన్నారు. పనిలో ప్రమాదం అన్నది ఎప్పుడు, ఎక్కడ ఏ రూపంలో సంభవిస్తుందో తెలియదు కాబట్టి ప్రతి నిమిషం పనిలో రక్షణ సూత్రాలను మననం చేసుకుంటూ ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందస్తు జాగ్రత్తలుగా రక్షణ పరికరాలు( సీట్ బెల్ట్ మరియు హెల్మెట్) తప్పనిసరిగా ధరించి డ్యూటికి ఉపక్రమించాలని, సంబ ంధిత అధికారులు తమకున్న అనుభవంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్న పని ప్రదేశాలను ముందస్తుగా గుర్తించి తగు విధంగా రక్షణ ఏర్పాట్లు చేయడం ద్వారా సంస్థ ఆస్తి నష్ట%శీ%, ఉద్యోగుల ప్రమాదాలను నివారించాలన్నారు. ఎలాగైతే బొగ్గు ఉత్పత్తికి సమిష్టి కృషి చేస్తున్నామో రక్షణా నిషయంలోనూ పరస్పర సహకారంతో ప్రతి ఉద్యోగి ప్రమాదాలను నివారించడంలో తమవంతు పాత్ర పోషిస్తూ మన సింగరేణికి ప్రమాద రహిత సంస్థగా పేరు తేవాలని



సూచించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న జిఎం(సేఫ్టీ),కార్పొరేట్ రీజియన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ . రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్లు మరియు ఎంవీ డ్రైవర్లు గనులలో ఉపయోగించే యంత్రాల సురక్షిత ఆపరేషన్, ఎలక్ట్రికల్ పరికరాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక చర్యలు, మరియు ఎస్ఎంపి మార్గదర్శకాలకు అనుగుణంగా రక్షణతో పని చేయడం వంటి కీలక అంశాలపై శిక్షణ మిగతా 3లో



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

**టి మీడియా, జూలై 2,కొత్తగూడెం:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉందని, రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా మిగతా 3లో



## ఉధృతంగా ప్రవహిస్తున్న తూర్పు గూడెం వాగు

**టి మీడియా, జులై 2,టేకులపల్లి** :టేకులపల్లి మండలం ప్రేగళ్ల పాడు పంచాయితీ తూర్పు గూడెం వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలకు ఎంచుకోవాలని సుజాతనగర్ జూలూరుపాడు అటువైపుగా ప్రయాణించేవారు వేరే మార్గాల ప్రయాణించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణమార్గాలు సులభం చేసుకోవాలని మండలంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ప్రవహించడంతో ప్రజలు రాకపోకలను తగ్గించి ఇళ్లలోంచి అత్యవసరం ఉంటేనే బయటికి రావాలని సూచనలు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

**టీ మీడియా. జులై 2. ఎన్కూర్ :**
మండలం హిమామ్ నగర్ వద్ద బైక్‌ను బొలెరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతులు పల్లిపాడు గ్రామానికి చెందిన ఇమ్మడి రఘుపతి, కొత్తగూడెం ఆర్.డి.ఓ లో పని చేస్తున్న రాజేష్‌గా గుర్తించారు. వైరా నుంచి కొత్తగూడెం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలతో ఖమ్మం ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే మృతి చెందారు. ఏన్కూర్ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య**

**టీ మీడియా,జులై2, మధిర :**
విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య దుకాణదారులకు సూచించారు. బుధవారం మధిర మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మండలం విత్తన, ఎరువుల దుకాణం డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా తగినంతగా రైతులకు అందించాలని తెలిపారు. నిబంధనలు పాటించని డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏడీఏ మధిర విజయచంద్ర మాట్లాడుతూ.. డీలర్లందరూ స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అలాగే రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం రాయపట్నం గ్రామంలోని పచ్చిరొట్ట వేసిన పొలంను సందర్శించారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రయోజనాలను, ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పచ్చిరొట్ట వాడకం వల్ల భూమిలో సహజ సిద్ధంగా నత్రజని, భాస్వరం, పొటాష్ నిల్వలు పెరుగుతాయన్నారు.

## తండ్రిని నరికి చంపిన కొడుకు

**టి మీడియా, జులై 2, మోతె:**
కన్నతండ్రిని కొడుకే గొడ్డలితో నరికి చంపాడు. ఈ విషాద సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం విభలాపురం గ్రామ పంచాయతీ ఆవాస గ్రామం నాగయ్యగూడెంలో బుధవారం జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నిమ్మరబోయిన వెంకన్న (50). ఈయనకు ముగ్గురు సంతానం. ఇద్దరు కొడుకులు, ఓ కుమార్తె. ముగ్గురికి పెండ్లిళ్లు అయ్యాయి. వెంకన్నకు 4 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. ఇందులో ఇద్దరు కొడుకులకు తలా ఎకరంన్నర రిజిస్ట్రేషన్ చేశాడు. కాగా మిగిలిన ఎకరం 29 గుంటల మీద వెంకన్నకు ఆయన పెద్ద కుమారుడు గంగయ్యకు మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో వెంకన్న బైక్‌పై మామిల్లగూడెం నుండి విభలాపురానికి వెళ్తుండగా గంగయ్య గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. చికిత్స కోసం ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ వెంకన్న మృతి చెందినట్లు తెలిపారు. వెంకన్న భార్య గతంలోనే కాలం చేసింది. కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

# వ్యాధుల నివారణ పై అవగాహన సదస్సు.

**-పాల్గొన్న ఎమ్ పిడివో ఎస్ కే.లార్ సాహెబ్**

**టీ మీడియా. జులై 2. తిరుమలాయపాలెం:**
తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతువేదిక నందు ప్రకృతి వైపరీత్యాల నివారణ చర్యలు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ఎమ్ పిడివో ఎస్ కే.సిలార్ సాహెబ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో గతంలో వరదల ప్రభావితం అయిన ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండెలా చేయాలని , గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వివరములు నమోదు చేయాలని, గ్రామస్థాయిలో ఉండే సిబ్బంది అందరూ వారి కార్యస్థానంలో అందుబాటులో ఉండాలని అన్నారు.గ్రామస్థాయిలో ఉండే అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆపదమిత్ర సభ్యులు, ఎన్.జి.ఓ. సభ్యులు, మత్స్యకారులు, గజ ఈతగాళ్లు తదితరులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలనిఅన్నారు . ఎప్పటికప్పుడు చెరువులు , పంటకాలువల నీటి ప్రవాహం పర్యవేక్షిస్తూ గ్రామస్థాయి , జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలి పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించి అక్కడ త్రాగునీరు , మరుగుదొడ్లు పరిశీలన చేసి ఏర్పాట్లు చేయాలి మురుగు నీరు నిల్వ ఉన్న వాడకంలో లేని బావులు , గుంతల్లో మత్స్య శాఖ వారిచే గంబుషియా చేపలను తెప్పించి వదలవలెను విద్యుత్ శాఖ అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మందులు నిల్వ ఉంచుకోవాలి . పోలీస్ శాఖ అధికారులు గ్రామస్థాయిలో పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచి గ్రామస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలిఅన్నారు

**శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలి**

మంచినీటి సరఫరా, పైప్ లైన్ లీకేజీలు ఎప్పటికప్పుడు నివారించాలి వరదలు , విపత్తులకు సంప్రదించవలసిన ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ :



1077 కి ఫోన్ చేసి తెలపాలని మండలంలోని అందరు అధికారులు సమన్వయం తో పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారిణులు వసుంధర, మహిధర్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

## సింగరేణి తహసీల్ధార్ బదిలీ

**డీటీ కృష్ణయ్యకు ఇంచార్జీ బాధ్యతులు**



**టీ మీడియా,జులై02, సింగరేణి (కారేపల్లి):**
సింగరేణి తహసీల్ధార్ సోమనబోయిన సంపత్‌కుమార్ బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 17న సింగరేణి తహసీల్ధార్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్‌కుమార్ సుమారు 17 నెలలు పాటు తహసీల్ధార్‌గా బాధ్యతుల నిర్వహించి సోంత జిల్లా మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. తహసీల్ధార్ బదిలీ కావటంతో సింగరేణి తహసీల్ధార్‌గా డిప్యూటీ తహసీల్ధార్ కృష్ణయ్య కు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



**టీ మీడియా,జూలై2, సింగరేణి (కారేపల్లి):**
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు కోసం ఈనెల 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు కారేపల్లి మండల మధ్యాహ్న భోజన వర్కర్లు బుధవారం సమ్మెనోటీస్ ఇచ్చారు. బుధవారం ఎంఈవో జయరాజును కలిసి 9వ తేదిన సమ్మెలో పాల్గంటున్నామని తెలియజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లతో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించటం లేదన్నారు. కార్మికల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌ల పేరుతో పని గంటలు పెంచే విధానాలను తీసుకవస్తుందన్నారు. కేంద్ర విధానాలపై కార్మికులు గట్టి వ్యతికతను తెలియజేయటానికి ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాలు మంగతాయి, విక్టోరియ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వితరణ



**టీ మీడియా,జులై2, సింగరేణి (కారేపల్లి) :**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ కుటుంబానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ 50కేజీల బియ్యంను వితరణ చేశారు. మాజీ ఎమ్మెల్యే అందించిన బియ్యం ను నాయకులు అమీర్ కుటుంబానికి గురువారం అందజేశారు. ఫోన్‌లో అమీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, కాంగ్రెస్ నాయకులు బడ సెట్రాం, సీపీఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, మాజీ ఎంపీటీసీ వేల్పుల ధనరాజ్, నాయకులు చెరుకూరి నర్సయ్య, రెడ్డబోయిన రవి, ఎండి రియాజ్, అమల, లావుడియా కిషన్, నూకల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ అమలు

మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యయాన్ని మించిన

నగదు చెల్లించినట్లు వెల్లడించారు. ఒకరికి నెలవారి భృతి మంజూరు చేసినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25) లో 10 లక్షల వరకు ఇంటి రుణంపై వడ్డీని కొత్తగూడెం ఏరియా 315 దరఖాస్తులకు గాను 60 మందికి ఇంటి రుణంపై వడ్డీని ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన 255 మందికి సరైన పత్రాలు సమర్పిస్తే మంజూరు పత్రాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ కె.సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సీహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కె.హేన సుమలత, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐ.ఈ) ఎన్. యోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకేఓసీ ఎం.రమేశ్, డీజీఎం (ఈ%డ%ఎం) టి. శ్రీకాంత్, డివై పిఎం హరీశ్ గోవర్ధన్, సింగరేణి సేవ సమితి కో-ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.




## ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి : ఎస్పీ

**టి మీడియా, జులై 2,చిలుకూరు :**
పోలీస్ స్టేషన్లలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. బుధవారం చిలుకూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైరీ, రిసెప్షన్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి మండల వ్యాప్తంగా నమోదు అవుతున్న కేసుల వివరాలను ఎస్ఐ రాంబాబు గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. రహదారి భద్రతను ప్రజలకు వివరించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొదని, వ్యవసాయ పనుల వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.

**ఆపరేటర్లకు, డ్రైవర్లకు శిక్షణా తరగతులు**

పొందనున్నట్లు తెలిపారు . సింగరేణి సంస్థ యొక్క సురక్షా విధానాలకు అనుగుణంగా, ఈ శిక్షణ కార్యక్రమం కార్మికులలో సురక్షా అవగాహనను పెంచడంతో పాటు, వారి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మరొక విశిష్ట అతిథిగా పాల్గొన్న జిఎం(సేఫ్టీ), కొత్తగూడెం తివారీ మాట్లాడుతూ, ఈ సేఫ్టీ డెవలప్మెంట్ %డ% ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అనేది ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు తీర్చి దిద్దిన శిక్షణ కార్యక్రమమని, ఉత్పత్తిలో భాగమైన ఈపి ఆపరేటర్లకు మరియు ఎంవి డ్రైవర్లకు కూడా ఈ శిక్షణ కార్యక్రమం అవసరమని మేనేజ్మెంట్ భావించి మొదటి సారిగా మణుగూరు ఏరియాలో సేఫ్టీ డెవలప్మెంట్ %డ%ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై 2 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ , ఏరియా రక్షణ అధికారి డి.వెంకట రామారావు , డిజిఎం విజయ్ కుమార్ , (ట్రైనింగ్ మేనేజర్), ఎంవిటిసి, జి. నాగేశ్వర రావు, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై. రామ్ గోపాల్ , ఐఎన్‌టియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎండి. షాబుద్దీన్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , డివై. మేనేజర్ ఎంవిటిసి రామకృష్ణ , సూపర్వైజర్లు, ఈపి ఆపరేటర్లు, ఎంవి డ్రైవర్లు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు.సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు.విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.